క్లుప్తంగా

ఎన్‌హెచ్‌ఆర్‌సీ అధికార ప్రతినిధిగా జయరాజ్



పర్వతగిరి : నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిటీ (ఎన్‌హెచ్‌ఆర్‌సీ) గ్రేటర్ వరంగల్ కమిటీకి అధికార ప్రతినిధిగా మండల కేంద్రానికి చెందిన గారె జయరాజ్ నియమితులయ్యారు. ఈ మేరకు సోమవారం నిర్వహించిన సమావేశంలో జయరాజ్‌కు రాష్ట్ర అధ్యక్షుడు భద్రయ్య నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జయరాజ్ మాట్లాడారు. కమిటీ నిబంధనల మేరకు పని చేస్తానని చెప్పారు.

కమిటీ ఎన్నిక



సంగెం : మండలంలోని నల్లబెల్లి శివారు తూర్పుతండాలో గిరిజన జనసమితి కమిటీని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా జనసమితి పరకాల నియోజకవర్గ ఇన్‌చార్జ్ భూక్య వెంకన్న మాట్లాడారు. సమితి గౌరవ అధ్యక్షుడుగా బానోత్ రమేశ్, అధ్యక్షుడుగా బానోత్ రాజు, ఉపాధ్యక్షుడుగా అజ్మీర సంతోశ్, ప్రధాన కార్యదర్శులు అజ్మీర రాజు, బానోత్ వెంకటేశ్వర్లు, కార్యదర్శిగా పరమేశ్, కోశాధికారిగా రాజ్‌కుమార్, సోషల్ మీడియా కన్వీనర్‌గా భిక్షపతిలను ఎన్నుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు దంజయ్య, స్వామి, విజయ్, వీరన్న, శంకర్, మోతీలాల్, బాలరాజు పాల్గొన్నారు.

‘షోకాజ్ నోటీస్ ఇచ్చే అర్హత లేదు’

సంగెం : తమకు షోకాజ్ నోటీసులు ఇచ్చే అర్హత చొల్లేటి మాధవరెడ్డికి లేదని కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి మందాడి లక్ష్మారెడ్డి, ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు మెట్టుపల్లి ఏలియా అన్నారు. మండల కేంద్రంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. పార్టీ మండల అధ్యక్షుడుగా చెప్పుకుంటున్న మాధవరెడ్డి పేరు జిల్లా కమిటీలో లిస్ట్‌లో లేదన్నారు. స్వలాభం కోసం పార్టీలు మారుతున్న మాధవరెడ్డికి సుమారు 40 ఏళ్లుగా పార్టీలో ఉంటున్న తమకు పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నారంటూ షోకాజ్ నోటీసులు ఇచ్చి పార్టీలో గందరగోళం సృష్టించడం ఏంటని ప్రశ్నించారు. పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి చొరవ తీసుకుని పార్టీ మండల కమిటీని ఏర్పాటు చేయాలని కోరారు.

నివాళి



వర్ధన్నపేట : మండలంలోని దమ్మన్నపేటకు చెందిన బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అబ్బిడి రాజిరెడ్డి తండ్రి లక్ష్మారెడ్డి అనారోగ్యానికి గురై ఆదివారం రాత్రి మృతి చెందగా స్థానిక ఎమ్మెల్యే నాగరాజు, టెస్కాబ్ చైర్మన్ మార్నేని రవీందర్‌రావు, డీసీసీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ వరద రాజేశ్వర్‌రావు దంపతులు, టీపీసీసీ లీగల్ సెల్ వైస్‌చైర్మన్ నిమ్మాని శేఖర్‌రావు, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు బొంపెల్లి దేవేందర్‌రావు సోమవారం పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. కార్యక్రమంలో నాయకులు నరుకుడు వెంకటయ్య, పాలకుర్తి సారంగపాణి, పిన్నింటి అనిల్‌రావు, ఎద్దు సత్యనారాయణ, కమ్మగోని ప్రభాకర్, సమ్మెట సుధీర్, అఫ్సర్, మైస సురేశ్, చిర్రబోయిన రాజు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ నాయకుల..

రాయపర్తి : మండలంలోని మహబూబ్‌నగర్‌కు చెందిన కంజర్ల యాదమ్మ మృతి చెందగా ఆమె మృతదేహానికి బీఆర్‌ఎస్ నాయకులు, మాజీ ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి, మాజీ జెడ్పీటీసీ రంగు కుమార్‌గౌడ్ పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కొత్తూరు గ్రామంలో చిప్ప వెంకన్న, మందాటి సోమిరెడ్డి గతంలో మృతి చెందగా వారి కుటుంబాలను పరామర్శించారు. కార్యక్రమాల్లో బీఆర్‌ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పూస మధు, నాయకులు ఎలమంచ శ్రీనివాస్‌రెడ్డి, కందికట్ల స్వామి, రాంచందర్, తదితరులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతున్న యువకుడి మృతి

వర్ధన్నపేట : ఆత్మహత్య యత్నించి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న యువకుడు పరిస్థితి విషమించి మృతి చెందిన ఘటన మండలంలో సోమవారం చోటు చేసుకుంది. వివరాలిలా.. వర్ధన్నపేట మున్సిపాలిటీ పరిధిలోని దుబ్బతండాకు చెందిన భూక్యా యాకూబ్ (40) హైదరాబాద్‌లోని ఓ అపార్ట్‌మెంట్‌లో వాచ్‌మెన్‌గా పని చేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. ఈనెల 14న హైదరాబాద్‌లో పురుగుల మందు తాగి ఆత్మహత్య కు యత్నించాడు. కుటుంబీకులు సికింద్రాబాద్‌లోని గాంధీ ఆస్పత్రిలో చేర్పగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుడికి భార్య, ముగ్గురు పిల్లలున్నారు. యాకూబ్ మృతదేహానికి దుబ్బతండాలో అంత్యక్రియలు నిర్వహించారు.

నర్సంపేట : 11వ వార్డులో గణనాథుడిని నిమజ్జనానికి తీసుకెళ్తున్న భక్తులు



నర్సంపేట రూరల్ : గణనాథుడిని నిమజ్జనానికి తీసుకెళ్తున్న భక్తులు



నర్సంపేట : వేలంలో లడ్డూను దక్కించుకున్న హర్షవర్ధన్‌రెడ్డి-హైమావతి దంపతులు



ఘనంగా గణనాథుల నిమజ్జనం

సాక్షి నెట్‌వర్క్ : గణనాథులను ఉత్సవ కమిటీలు సోమవారం ఘనంగా నిమజ్జనం చేశాయి. జిల్లాలోని నర్సంపేట, వర్ధన్నపేట, చెన్నారావుపేట, సంగెం, నల్లబెల్లి, ఖానాపురం, గీసుకొండ, నల్లబెల్లి, ఖానాపురం, పర్వతగిరి, దుగ్గొండి, తదితర మండలాల్లో గణనాథుల మండపాల వద్ద సందడి నెలకొంది. భారీ వాహనాలను పూలు, కాగితాలు, విద్యుత్ వెలుగులతో అలంకరించిన నిర్వాహకులు చిన్నారులు, పెద్దలు, మహిళలు కలిసి గణనాథుడిని డప్పు చప్పుళ్లు, బాణాసంచా పేల్చుతూ ఊరేగించారు. అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. పర్వతగిరిలో గౌడ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండపానికి ముస్లిం దంపతులు బాబు జానీ-రజియా విగ్రహాన్ని బహూకరించిన నేపథ్యంలో నిమజ్జనం సందర్భంగా వినాయకుడికి వారు పూజలు నిర్వహించారు.

వేలంలో లడ్డూలు దక్కించుకున్న భక్తులు

గణనాథుల మండపాల్లో ఏర్పాటు చేసిన లడ్డూలను పలువురు భక్తులు వేలంలో దక్కించుకున్నారు. చెన్నారావుపేట మండలం జల్లి గ్రామంలో గణపతి యూత్ వేలంలో గందె అన్వేశ్ రూ.51 వేల 516కు, సంగెం మండలంలోని బీకోజీనాయక్ తండా పరిధిలోని సపావట్ తండలో ఏర్పాటు చేసిన గణపతి లడ్డును సపావట్ రాజేశ్వరి-రాజు దంపతులు రూ.51 వేల 516కు దక్కించుకున్నారు. అలాగే నర్సంపేటలోని సిద్ధార్థనగర్‌లో లడ్డూను ఈదునూరి హైమవతి-హర్షవర్ధన్‌రెడ్డి దంపతులు రూ.41 వేలకు, నర్సంపేట మండలంలోని సర్వాపురం వడ్డెరకాలనీలో శివ ఛత్రపతి మహారాజ్ యూత్ ఆధ్వర్యంలోని గణనాథుడి వద్ద లడ్డూను బత్తుల ఐలయ్య రూ.36 వేలకు పర్వతగిరి మండల కేంద్రానికి చెందిన అక్కల సృజనవన్ రూ.36 వేల 116కు లడ్డూ దక్కించుకున్నారు.



పర్వతగిరి : దక్కించుకున్న లడ్డూతో సృజనవన్



నల్లబెల్లి : ఏర్పాట్లు పరిశీలిస్తున్న ఏసీపీ కిరణ్



సంగెం : వేలంలో లడ్డూను దక్కించుకున్న దంపతులతో తండావాసులు



నర్సంపేట : సిద్ధార్థనగర్‌లో పూజ చేస్తున్న మహిళలు



దుగ్గొండి : గిర్నిబావిలో లడ్డూ దక్కించుకున్న రాములు దంపతులు



పర్వతగిరి : గణనాథుడికి పూజ చేస్తున్న ఎంపీడీఓ శంకర్‌నాయక్



చెన్నారావుపేట : నిమజ్జనాన్ని పర్యవేక్షిస్తున్న ఎంపీడీఓ శ్రీవాణి



నల్లబెల్లి : గణనాథుడిని నిమజ్జనం చేస్తున్న భక్తులు

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి



మాట్లాడుతున్న డాక్టర్ శ్రావణ్‌కుమార్

నర్సంపేట రూరల్ : వర్షాకాలం నేపథ్యంలో సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని డాక్టర్ శ్రావణ్‌కుమార్, డాక్టర్ భావన సూచించారు. నర్సంపేట పట్టణంలోని సర్వాపురం, ద్వారకపేట గ్రామాల్లో భానోజీపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో సోమవారం ఏర్పాటు చేసిన వైద్య శిబిరంలో వారు పలువురికి వైద్యపరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. అలాగే సర్వాపురం శివారులోని దామెర చెరువు వద్ద మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేసి పలువురికి వైద్యం చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రావణ్‌కుమార్, డాక్టర్ భావన మాట్లాడారు. ప్రతిఒక్కరూ వ్యక్తిగత, పరిసరాల శుభ్రత పాటించాలని సూచించారు. జ్వరం, ఇతర ఎలాంటి సమస్యలు తలెత్తినా వెంటనే పీహెచ్‌సీలో వైద్యం చేయించుకోవాలని చెప్పారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ రామలింగయ్య, హెల్త్ అసిస్టెంట్లు రాజమణి, సాలమ్మ, ఆశవర్కర్లు రేణుక, కళావతి, అరుణ, జమున, తదితరులు పాల్గొన్నారు.

‘రైతాంగ’ పోరాట స్ఫూర్తితో ఉద్యమించండి

నర్సంపేట : తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట స్ఫూర్తితో పాలకుల తప్పుడు విధానాలపై ప్రజలు ఉద్యమించాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు ఈసంపల్లి బాబు కోరారు. ఆ పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక ఐఎంఏ హాల్‌లో సోమవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో కమ్యూనిస్టులు, ప్రజలు 4 వేల మంది అమరులయ్యారని చెప్పారు. ఆ పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు భూక్య సమ్మయ్య మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట ఫలితంగానే హైదరాబాద్ సంస్థానం భారతదేశంలో విలీనం అయ్యిందని తెలిపారు. పోరాటాన్ని బీజేపీ మతవిద్వేషాలు రెచ్చగొట్టేలా వక్రీకరిస్తోందని ధ్వజమెత్తారు. పాలకులు అవలంభిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై తెలంగాణ రైతాంగ పోరాట స్ఫూర్తితో ఉద్యమాలు నిర్మించాలని శ్రేణులకు సూచించారు. కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొరబోయిన కుమారస్వామి, జిల్లా కమిటీ సభ్యులు నమిండ్ల స్వామి, బోళ్ల సాంబయ్య, నాయకులు కందికొండ రాజు, ఫరీదా, రుద్రారపు లక్ష్మి, బుర్రి ఆంజనేయులు, బెంబేలి మాలహల్‌రావు, చల్ల నర్సింహారెడ్డి, మొగిలి, సంజీవరెడ్డి, అక్కపెల్లి సుధాకర్, పెండ్యాల సారయ్య, కమతం వెంకన్న, చెల్పూరి మొగిలి, వజ్జంతి విజయ, జగన్నాథం, కార్తీక్, బిట్ర స్వప్న, నాగమణి, తదితరులు పాల్గొన్నారు.

‘మెడికల్ కాలేజీకి ఓంకార్ పేరు పెట్టాలి’

నర్సంపేట రూరల్ : నర్సంపేటలోని ప్రభుత్వ మెడికల్ కాలేజీకి కమ్యూనిస్టు నేత, మాజీ ఎమ్మెల్యే మద్దికాయల ఓంకార్ పేరు పెట్టాలని ఎంసీపీఐ(యూ) నర్సంపేట డివిజన్ సహాయ కార్యదర్శి కొత్తకొండ రాజమౌళి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారత్సవాల్లో భాగంగా నర్సంపేట మండలంలోని నాగుర్లపల్లిలో అమరవీరులకు సోమవారం నివాళులర్పించారు. అనంతరం కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా రాజమౌళి మాట్లాడారు. నిత్యం ప్రజల్లో ఉంటూ భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరీ విముక్తి కోసం పోరాడి వేలాది ఎకరాల ప్రభుత్వ భూములను పేదలకు పంచిన అమరజీవిగా మాజీ ఎమ్మెల్యే ఓంకార్‌ను కీర్తించారు. ఎమ్మెల్యేగా 22 ఏళ్లపాటు ఓంకార్ ప్రజలకు ఎనలేని సేవలు అందించారని తెలిపారు. పార్టీ ఆధ్వర్యంలో పోరాడి కబ్జాల నుంచి కాపాడిన ప్రభుత్వ భూమిలోనే మెడికల్ కాలేజీని నిర్మించారని చెప్పారు. ఓంకార్ చరిత్రను భావితరాలకు అందించేలా మెడికల్ కాలేజీకి ఆయన పేరు పెట్టడంతోపాటు పట్టణంలోని మూడెకరాల భూమి కేటాయించి స్మృతి వనం నిర్మించాలని సీఎం రేవంత్‌రెడ్డిని కోరారు. కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కేశెట్టి సదానందం, నాయకులు అనుమాల రమేశ్, జవాజి చంద్రమౌళి, కందికొండ నర్సింహస్వామి, గుర్రం రవి, కందికొండ సాంబయ్య, ఆకుల రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.

దుగ్గొండి : మండలంలోని అడవి రంగాపురంలో ఎంసీపీఐ(యూ) ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ డివిజన్ కార్యదర్శి మహ్మద్ రాజా సాహెబ్ మాట్లాడారు. నర్సంపేట మెడికల్ కాలేజీకి మాజీ ఎమ్మెల్యే ఓంకార్ పేరు పెట్టాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు సింగతి మల్లికార్జున్, బాబురావు, బుడిమె సురేందర్, బత్తిని కుమారస్వామి, పుప్పాల శ్రీను, రాజేందర్, కిరణ్, కార్తీక్, కమలాకర్, గాంధీ, దేవేందర్, సతీశ్, రవీందర్, ధినేశ్, తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తికి గాయాలు

దుగ్గొండి : వరంగల్ నుంచి ద్విచక్ర వాహనంపై నర్సంపేట దిశగా వస్తున్న ఓ గుర్తు తెలియని వ్యక్తి మండలంలోని గిర్నిబావి సమీపంలో సోమవారం రాత్రి వాహనం అదుపు తప్పి కింద పడి తీవ్ర గాయాల పాలయ్యాడు. స్థానికులు సమాచారం అందించడంతో ఎస్సై వెంకటేశ్వర్లు ఘటనా స్థలికి చేరుకుని వరంగల్‌లోని ఎంజీఎం ఆస్పత్రికి తరలించారు. గాయపడిన వ్యక్తి వివరాలు తెలియరాలేదని ఎస్సై తెలిపారు.

కాలుష్య నియంత్రణ బాధ్యత

నర్సంపేట : కాలుష్య నియంత్రణను సామాజిక బాధ్యతగా ఏసీపీ కిరణ్‌కుమార్ అభివర్ణించారు. ఏఎస్‌ఆర్ సేవా సంస్థ నిర్వాహకుడు ఎర్రబోయిన రాజశేఖర్ ఆధ్వర్యంలో ఏసీపీ కార్యాలయంలో ఏసీపీతో కలిసి సోమవారం మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ మొక్కలు నాటి ఓజోన్ పొర రక్షణకు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో ఏఎస్‌ఆర్ సంస్థ సభ్యులు రాముసేవక్, పాలకుర్తి మహేందర్, నాగరాజు పాల్గొన్నారు.

నేటి నుంచి ప్రత్యేక పారిశుద్ధ్య పనులు

● అక్టోబర్ 2 వరకు ‘స్వచ్ఛతా హీ సేవా’

వర్ధన్నపేట : పల్లెల్లో మెరుగైన పారిశుద్ధ్య నిర్వహణతోనే స్వచ్ఛ గ్రామాలుగా రూపుదిద్దుకుంటాయన్న మహాత్ముడి వ్యాఖ్యల మేరకు ఆయన జయంతి వేడుకలను పురస్కరించుకుని మండల వ్యాప్తంగా స్వచ్ఛభారత్ మిషన్ ఆధ్వర్యంలో నేటి (మంగళవారం)నుంచి అక్టోబర్ 2 వరకు స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాల నిర్వహణకు అధికారులు సమాయత్తమయ్యారు. ఇప్పటికే సిబ్బందితో అధికారులు సన్నాహక సమావేశాలు నిర్వహించారు.

గతేడాది శ్రీకారం

మహాత్మ గాంధీ జయంతి సందర్భంగా గతేడాది అక్టోబర్ 2న ప్రధాని మోదీ స్వచ్ఛభారత్ మిషన్ ఆధ్వర్యంలో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిన విషయం తెలిసిందే. ఇందులో ప్రభుత్వం నిర్దేశించిన ప్రకారం అధికారులు నేటి నుంచి పారిశుద్ధ్య కార్యక్రమాలను విధిగా అమలు చేయాల్సి ఉంది. అయితే మొదటి 2–3 రోజులు హడావుడి చేసి చేతులు దులుపుకుంటారన్న అపవాదు ఉండనే ఉంది. ఈసారి ఉన్నతాధికారులు తనిఖీలు నిర్వహించి పూర్తిస్థాయిలో అమలయ్యేలా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

కార్యక్రమాలు ఇవే..

ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలు ప్రజల భాగస్వామ్యంతో పల్లెల్లోని ప్రధాన కూడళ్లు, పంచాయతీ, మున్సిపల్ కార్యాలయ భవనాలు, పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో ప్రతిరోజూ పారిశుద్ధ్య పనులు చేపట్టాలి. ఇళ్లలో వినియోగించిన చెత్తను సేకరించి డంపింగ్ యార్డులకు తరలించాలి. స్వచ్ఛత ప్రాధాన్యంపై పాఠశాలల్లో, కళాశాలల్లో వ్యాసరచన పోటీలు నిర్వహించి విద్యార్థులకు అవగాహన కల్పించాలి. ఒకసారి మాత్రమే వినియోగించే ప్లాస్టిక్‌ను పూర్తిగా నిషేధిస్తూ అక్టోబర్ 2న గ్రామ సభల్లో తీర్మానాలు చేయాలి.



పారిశుద్ధ్య పనులు చేస్తున్న సిబ్బంది (ఫైల్)

విజయవంతం దిశగా కార్యాచరణ



స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాలను విజయవంతం చేసే దిశగా కార్యాచరణ చేపడతాం. పంచాయతీ కార్యదర్శులు, ప్రత్యేక అధికారులకు అవగాహన కల్పించాము. మండలంలోని అన్ని పల్లెల్లో పారిశుద్ధ్య పనులు చేపట్టేలా ఏర్పాట్లు చేస్తున్నాం. యువజన, మహిళా సంఘాలతోపాటు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొనేలా చొరవ తీసుకున్నాము. అన్ని గ్రామాల్లో ప్రజలను చైతన్యవంతం చేస్తాం.

-వెంకటరమణ, ఎంపీడీఓ

వాటర్ ప్లాంట్ ఏర్పాటు అభినందనీయం



నెక్కొండ : ఎస్ అండ్ పీ గ్లోబల్ సీఎస్‌ఆర్ ఫండ్స్ కంపెనీ ప్రతినిధులు ఆర్‌డీఎఫ్ హైస్కూల్‌లో వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేయడం అభినందనీయమని ప్రిన్సిపాల్ చేరాలు అన్నారు. మండలంలోని రెడ్లవాడ గ్రామంలోని ఆ స్కూల్‌లో ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్‌ను కంపెనీ ప్రతినిధులతో కలిసి చేరాలు సోమవారం ప్రారంభించి మాట్లాడారు. విద్యార్థులందరూ శుద్ధమైన తాగునీరు తాగాలని సూచించారు. పాఠశాల విద్యార్థులకు శుద్ధమైన నీరు అందించే దిశగా కంపెనీ ప్రతినిధులు చొరవ చూపడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. అనంతరం విద్యార్థులకు స్టేషనరీ, స్పోర్ట్స్ మెటీరియల్ అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రాచకొండ అశోక్‌చారి, విష్ణు, తదితరులు పాల్గొన్నారు.

మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి



సమావేశంలో మాట్లాడుతున్న సీసీ కొమురయ్య

వర్ధన్నపేట : గ్రామీణ ప్రాంత మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని డీఆర్‌డీఏ సీసీ గోలి కొమురయ్య ఆకాంక్షించారు. మండలంలోని ఇల్లందలో క్షేత్రస్థాయి సిబ్బందితో ఇందిరా మహిళా శక్తి పథకం అమలుపై సోమవారం నిర్వహించిన క్లస్టర్ లెవల్ సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. మహిళలను ఇందిరా మహిళా శక్తి పథకం కింద పారిశ్రామికవేత్తలుగా అభివృద్ధి చేసే దిశగా వీఓఏలు కృషి చేయాలని చెప్పారు. మహిళా సంఘాల సభ్యులు బ్యాంకు, స్త్రీనిధి లేదా సామాజిక పెట్టుబడి నిధుల ద్వారా పొందిన రుణాలతో గ్రామీణ మహిళల ఆదాయం అభివృద్ధి చెందే దిశగా కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. తద్వారా మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దాలని సూచించారు. నేటి (మంగళవారం) నుంచి అక్టోబర్ 2 వరకు తలపెట్టిన స్వచ్ఛతా హీ సేవా పక్షోత్సవాలను విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో పంచాయతీ కార్యదర్శి రామారావు, వీఓ ప్రతినిధులు భవానీ, కత్తి స్రవంతి, తక్కళ్లపెల్లి శోభ, పద్మ, ఆకుల స్రవంతి, రమ పాల్గొన్నారు.

పరామర్శ

రాయపర్తి : మండలంలోని కొత్తూరుకు చెందిన కాంగ్రెస్ నాయకుడు మందాటి సుదర్శన్‌రెడ్డిని అతడి తండ్రి సోమిరెడ్డి గతంలో మృతి చెందిన సందర్భంగా పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి సోమవారం పరామర్శించారు. తొలుత సోమిరెడ్డి చిత్రపటానికి ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో తొర్రూరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు హామ్యానాయక్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్‌రెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షుడు యాకయ్య పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

రాయపర్తి : మండలంలోని ఏకేతండాలో మాలోతు యాక్య ఇటీవల మృతి చెందగా బాధిత కుటుంబానికి బీఆర్‌ఎస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు హలావత్ రమేశ్‌నాయక్ సోమవారం రూ.3 వేల సాయం అందజేశారు. తొలుత బాధిత కుటుంబాన్ని పరామర్శించారు.

‘ఎస్‌ఆర్‌ఆర్’ ఆధ్వర్యంలో..

రాయపర్తి : మండలంలోని కొండూరుకు చెందిన చిన్నపెల్లి సుశీల, రమేశ్, నర్సింహరాములు, మహబూబ్‌నగర్‌లో బీరెల్లి కొమురయ్య, కంజర్ల యాదమ్మ ఇటీవల మృతి చెందగా బాధిత కుటుంబాలకు ఎస్‌ఆర్‌ఆర్ ఇన్‌ఫ్రా సంస్థల అధినేత పరుపాటి శ్రీనివాస్‌రెడ్డి బియ్యంతోపాటు 15 లీటర్ల చొప్పున నూనె సాయంగా అందజేశారు. తొలుత బాధిత కుటుంబాలను పరామర్శించారు. రాజకీయ పార్టీలకు అతీతంగా పేదలకు అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో ఎస్‌ఆర్‌ఆర్ ఫౌండేషన్ ప్రతినిధులు సురేందర్ నాయక్, వల్లాల సుధాకర్, లేతాకుల మధూకర్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి, అమ్మి దేవేందర్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, సంపత్, అనిమిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.